
MRR 69 TV

అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 130 | గురువారం 3 సెప్టెంబర్ 2026 | పేజీలు : 4 | వెల : 3/-




## తెలంగాణ మంత్రి కొండా సురేఖ

# బర్తరఫ్

### గవర్నర్‌కు లేఖ రాసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై వేటు

### వివరణ తీసుకోకుండానే బర్తరఫ్‌కు నిర్ణయం తీసుకుంటారా.. మంత్రి సురేఖ

**(అంకుశం, హైదరాబాద్, సెప్టెంబర్ 3):**





తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖను బర్తరప్ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం గవర్నర్‌కు లేఖ రాశారు. అదేవిధంగా ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డిపై కాంగ్రెస్ అధిష్ఠానం వేటు వేసింది. క్యాబినెట్ నుంచి సురేఖను తొలగించేందుకు అధిష్ఠానం గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో సీఎం రేవంత్‌రెడ్డి గవర్నర్ శివ్‌ప్రతాప్ శుక్లాకు లేఖ పంపారు. ఆమెను తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని సీఎం కోరారు. రాజీనామాకు కొండా సురేఖ ససేమిరా అనడంతో ఆమెను తొలగించాలని సీఎం సిఫార్సు చేశారు. గవర్నర్ ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఇటీవల పరకాల నియోజకవర్గం గీసుకొండలో ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో కొండా సురేఖ కుమార్తె సుస్మిత చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చనీయాంశమయ్యాయి. సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డిని కించపరిచేలా ఆమె వ్యాఖ్యలు చేశారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ కొండా సురేఖకు టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ (డీఏసీ) షోకాజ్ నోటీసులు - మిగతా 2లో

## వన్య ప్రాణుల మరణాలపై

# సమగ్ర అధ్యయనం

### అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 3):**



వన్య ప్రాణుల మరణాలపై సమగ్ర అధ్యయనం చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో వన్యప్రాణుల సంరక్షణను మరింత బలోపేతం చేసే దిశగా సరికొత్త ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఇటీవల చోటు చేసుకున్న వన్యప్రాణుల మరణాల ఘటనలపై సమగ్ర అధ్యయనం నిర్వహించాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. పులుల మరణాలపై అధ్యయనానికి అటవీశాఖ సలహాదారు, అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి నేతత్వంలో ఏర్పాటు చేసిన ఉన్నతస్థాయి కమిటీకి ఆ బాధ్యతలను అప్పగించారు. వన్యప్రాణుల ఆవాసాల నిర్వహణ, రక్షణ చర్యలు, మానవ--వన్యప్రాణి ఘర్షణల నివారణ, క్షేత్రస్థాయిలో అమలవుతున్న సంరక్షణ కార్యక్రమాల ప్రభావాన్ని సమగ్రంగా పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. వన్యప్రాణుల సంరక్షణకు ఆంధ్రప్రదేశ్ అటవీశాఖ ఆధ్వర్యంలో పటిష్టమైన చర్యలు అమలు అవుతున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత హనుమాన్ వంటి కార్యక్రమాల ద్వారా ప్రత్యేక బందాలను రంగంలోకి దించి, ప్రత్యేక పరిస్థితుల్లోనూ జంతువుల సంరక్షణ చర్యలు చేపడుతోంది. ప్రస్తుతం అమలులో ఉన్న కార్యక్రమాలు, వాటి ఫలితాలను శాస్త్రీయంగా విశ్లేషించి, అవసరం ఉన్న చోట మరింత పకడ్బందీగా చర్యలు అమలు చేయాలన్న ఉద్దేశంతో పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర అటవీశాఖ సలహాదారు మల్లిఖార్జునరావు, అదనపు ప్రధాన అటవీ సంరక్షణాధికారి రాహుల్ పాండే నేతత్వంలోని ప్రత్యేక కమిటీ రాష్ట్రవ్యాప్తంగా వన్యప్రాణుల సంచారం - మిగతా 2లో

## కొండా సురేఖ వ్యవహారంపై రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



- కొండా సురేఖ వివాదంపై స్పందించిన మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి
- ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయమే అంతిమమని స్పష్టీకరణ

# పచ్చదనమే భావి తరాల భద్రతకు పునాది

### పర్యావరణ పరిరక్షణకు 20 ఏళ్ల ప్రణాళికతో ముందుకు సాగాలి

### మీడియాతో ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు

**(అంకుశం, సూర్యలంక (బాపట్ల జిల్లా), సెప్టెంబర్ 3):**

వాతావరణ సమతుల్యతను పరిరక్షించడంతో పాటు జీవవైవిధ్యం, జీవరాశుల మనుగడను కాపాడుకోవడానికి విస్తత స్థాయిలో పచ్చదనాన్ని పెంపొందించడం అత్యంత అవసరమని ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ ఛైర్మన్ నాగబాబు గారు పేర్కొన్నారు. మొక్కలు నాటడం - మిగతా 2లో



## సిపిఐ జాతీయ కార్యవర్గ

# సభ్యులుగా ఈశ్వరయ్య

### పలువురు పార్టీ నేతల అభినందనలు



**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 3**

భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జాతీయ కార్యవర్గ సభ్యులుగా సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ఎన్నికయ్యారు. ఈ నెల 2, 3 తేదీలలో న్యూఢిల్లీలో జరిగిన సిపిఐ జాతీయ సమితి సమావేశాల్లో ఏపీ నుండి ఈశ్వరయ్య పేరును పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ప్రతిపాదించగా, జాతీయ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదించింది. సిపిఐ మరింత బలోపేతానికి, ప్రజల సమస్యలపై పోరాటాలు మరింత ఉధృతమయ్యేందుకు ఈశ్వరయ్య కృషిచేయాలని పలువురు పార్టీ నేతలు ఆకాంక్షించారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె. రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ కె.నారాయణ, రావుల వెంకయ్య, అక్కినేని వనజ, ముప్పాళ్ల నాగేశ్వరావు, జాతీయ సమితి సభ్యులు జెవి సత్యనారాయణ మూర్తి, పి.హరినాథరెడ్డి, తాటిపాక మధు, రావులపల్లి రవీంద్రనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ నాయుడు తదితరులు ఈశ్వరయ్యకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.

**విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు ఉద్యమంలో ఈశ్వరయ్య**

విద్యార్థి దశ నుంచి కమ్యూనిస్టు ఉద్యమంపట్ల ఆకర్షితులైన ఈశ్వరయ్య అంచెలంచెలుగా ఎదిగారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఎఐఎసఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఎఐవైఎఫ్)ల రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలను - మిగతా 2లో

## విశాఖపట్నం వేదికగా ఐఏటీఓ జాతీయ వార్షిక సదస్సు

### -- ఈ నెల 10 నుండి 12 వరకు సదస్సు నిర్వహణ

### -- రిజిస్ట్రేషన్ రుసుముల్లో బంపర్ ఆఫర్

### -- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్

**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 3):**



విశాఖపట్నం వేదికగా ఐఏటీఓ వార్షిక సదస్సు ఈ నెల 10 నుంచి 12వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పర్యాటక రంగ వర్గాలకు ఐఏటీఓ సభ్యత్వం, రిజిస్ట్రేషన్ రుసుముల్లో బంపర్ రాయితీలు ఇస్తాం. ఏపీ భాగస్వాములకు రూ. 10,000 ఐఏటీఓ ప్రవేశ రుసుము పూర్తి మినహాయింపు. సదస్సు రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 8,500 నుండి రూ. 3,000 లకు తగ్గింపు. రాష్ట్ర పర్యాటక ప్రతినిధులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అర్హులైన స్థానిక పర్యాటక ప్రతినిధులు ఎటువంటి ప్రాథమిక ప్రవేశ రుసుము చెల్లించకుండా ఐఏటీఓ అధికారిక పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కేంద్ర సహకారంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతత్వంలో దేశంలోనే అగ్రగామి పర్యాటక కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు.

## అక్టోబరు నుంచి కొత్త పింఛన్లు

- ప్రతి ఒక్కరికీ దశల వారీగా కొత్త పింఛన్లు మంజూరు
- తెదేపా వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేశ్
- కేబినెట్ భేటీకి ముందు మంత్రులతో సమావేశమైన లోకేశ్.. పలు అంశాలపై దిశానిర్దేశం
- స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు పూర్తిస్థాయిలో సిద్ధమై.. అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపు



# పచ్చదనమే భావి తరాల భద్రతకు పునాది

-మొదటిపేజీ తరువాయి

కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, భావి తరాల భవిష్యత్తును కాపాడే సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ భావించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ అనేది ఒకటి లేదా రెండు సంవత్సరాల్లో పూర్తయ్యే కార్యక్రమం కాదని, రాబోయే తరాల అవసరాలను దష్టిలో ఉంచుకుని దీర్ఘకాలిక ప్రణాళికతో, నిరంతర కషితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గురువారం బాపట్ల జిల్లా సూర్యలంకలో పర్యటించారు. సముద్రపు కోతను అరికట్టడానికి విద్యార్థులతో కలిసి తాటి చెట్లను నాటారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా నాగబాబు గారు మాట్లాడుతూ "గ్రేట్ గ్రీన్ వాల్ వంటి కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణపై ప్రజల్లో విస్తత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. పర్యావరణం గురించి పుస్తకాల్లో చదవడం, కాగితాలపై అవగాహన పొందడం కంటే పిల్లలు, పెద్దలు స్వయంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణలో భాగస్వాములు కావడం ద్వారా ప్రకతితో మరింత గాఢమైన అనుబంధం ఏర్పడుతుంది. ముఖ్యంగా విద్యార్థులు, యువతతో పాటు సమాజంలోని ప్రతి వర్గాన్ని పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాల్లో భాగస్వాములను చేస్తాం. మొక్క నాటడంతోనే బాధ్యత పూర్తి కాదని, అది ఆరోగ్యంగా ఎదిగి పెద్ద చెట్టుగా మారే వరకు సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత. మొక్కల పెంపకాన్ని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా, భావితరాలకు పచ్చని, సురక్షితమైన భవిష్యత్తును అందించే సామాజిక బాధ్యతగా భావించాలి. పర్యావరణ పరిరక్షణ కోసం రూపొందించే ప్రణాళికలు కనీసం 20 సంవత్సరాలను దష్టిలో పెట్టుకొని చేయాలి. ఏ ప్రాంతాల్లో ఎలాంటి మొక్కలు, చెట్లు పెంచాలి, భవిష్యత్తులో అక్కడి పర్యావరణ అవసరాలు ఎలా ఉంటాయి అనే అంశాలను అధ్యయనం చేసి ప్రణాళికాబద్ధంగా అభివద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.



ప్రత్యేకంగా తీరప్రాంతాల్లో తాటి చెట్లు, మడ అడవుల అభివద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలి. తుపాన్లు, సునామీలు వంటి ప్రకతి వైపరీత్యాల సమయంలో మడ అడవులు, తాటి చెట్లు సహజ రక్షణ కవచంలా పనిచేస్తాయి. తీరప్రాంత ప్రజల భద్రతతో పాటు జీవవైవిధ్య పరిరక్షణలోనూ ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. సూర్యలంక వంటి తీర ప్రాంతాల్లో ఆలివ్ రిడ్లీ తాబేళ్ల సంరక్షణ కోసం అధికారులు చేపడుతున్న చర్యలను అభినందించారు. ప్రకతి సంపదను, అరుదైన జీవజాతులను కాపాడుకోవడం కూడా పర్యావరణ పరిరక్షణలో భాగమే" అన్నారు. అంతకుముందు ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ నాగబాబు బాపట్ల జిల్లా సూర్యలంకలో విస్తతంగా పర్యటించారు. విజయవాడ నుంచి బయలుదేరిన ఆయన సూర్యలంకలోని ఏపీటీడీసీ రిసార్ట్‌ను సందర్శించి, అటవీ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. అనంతరం నగర వనంలో అటవీ శాఖ ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీ, ఎగ్జిబిషన్‌ను చైర్మన్ గారు తిలకించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, పీసీసీఎఫ్ పి.వి. చలపతిరావు, బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్, అటవీ శాఖ సలహాదారుడు పి. మల్లికార్జున రావు, సీసీఎఫ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, ఏపీ గ్రీన్ బి.ఎన్.ఎన్. మూర్తి, సీసీఎఫ్ గుంటూరు వై. శ్రీనివాసరెడ్డి, ఏపీ సోషల్ ఆడిట్ డైరెక్టర్ గొన్నాబత్తుల శ్రీకాంత్, అటవీ శాఖ ఐటీ సలహాదారుడు పి. నాగబాబు, బాపట్ల డీఎఫ్ఓ సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల మధ్య పార్థుని సంబరాలు





గోరంట్లలో...హిందూపురం ఎంపీపీ పార్థసారథి జన్మదిన వేడుకలు.

ఆసుపత్రి ఆవరణలో కేక్ కటింగ్, పేదలకు అన్నదానం.

పాల్గొన్న టిడిపి నేతలు.... అశ్వర్థ రెడ్డి, కొత్తపల్లి నరసింహులు, నీలకంఠారెడ్డి, మఠం శ్రీనివాసులు.

**గోరంట్ల సెప్టెంబర్ 3 సీమ వార్త సాయంత్రం.** హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారథి జన్మదిన వేడుకలు పేద ప్రజల మధ్య గోరంట్ల మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎంపీ పార్థసారథి 67వ పుట్టినరోజు పురస్కరించుకొని గోరంట్ల మండల టిడిపి నాయకులు అశ్వత్థ రెడ్డి, కొత్తపల్లి నరసింహులు, నీలకంఠారెడ్డి, పులేరు మఠం శ్రీనివాసులు, నరేంద్ర రాయల్ తదితరుల ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో వేడుకలు నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీ పార్థసారథి పేరిట ప్రత్యేకంగా తయారుచేసిన కేకును నాయకులు డాక్టర్ వినోద్ చేతులమీదుగా కట్ చేసి పార్థసారథి కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆస్పత్రి ఆవరణలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో సింగిరెడ్డిపల్లి ప్రభాకర, మల్లాపల్లి ఫిరోజ్,కసిరెడ్డిపల్లి రాజారెడ్డి, బిగ్ బాస్ రామాంజనేయులు, నరసురాం, మరువపల్లి వెంకట రంగారెడ్డి, రంగయ్య, సైకిల్ షాపు అమానుల్లా, రెడ్డిచెరువు పల్లి శ్రీనివాసులు, మల్లాపల్లి నాగేంద్ర, ఎస్ వి నారాయణ, రెడ్డప్ప, కార్తీక్ యాదవ్, అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

# మా భూమి సర్వే చేయించి న్యాయం చేయండి.

రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్న బాధితులు.

జిల్లా కలెక్టర్ స్పందించాలని వేడుకోలు.

**ధర్మవరం రూరల్ సెప్టెంబర్ 03 సాయంకాలం సీమ వార్త** : మా భూమిని సర్వే చేసి హద్దులు నిర్ధారించి తమకు న్యాయం చేయాలని కోరుతూ రావులచెరువు గ్రామానికి చెందిన బాధితులు జిల్లా కలెక్టర్ కు విన్నపం చేసుకుంటూ, రెవెన్యూ అధికారులను ఏళ్ల తరబడి పలుకరిస్తూ, పలుమార్లు అర్జీలు సమర్పించినా సమస్య పరిష్కారం కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి తమ భూమికి సర్వే నిర్వహించి న్యాయం చేయాలని కోరారు. బాధితుల వివరాల మేరకు, ధర్మవరం మండలం రావులచెరువు గ్రామానికి చెందిన కురుబ పెద్ద ఎల్లప్పకు గతంలో సుమారు 10 ఎకరాల పట్టా భూమి ఉండేది. ఆయనకు ఐదుగురు కుమారులు ఉండగా,ఒక్కొక్కరికి రెండేసి ఎకరాల చొప్పున భూమిని రిజిస్ట్రేషన్ చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ క్రమంలో ఐదుగురిలో ఒకరైన ఎల్లప్ప తనకు చెందిన రెండు ఎకరాల 20 సెంట్ల భూమిని అదే గ్రామానికి చెందిన దాది నరసింహారెడ్డికి విక్రయించినట్లు పేర్కొన్నారు. అయితే మిగిలిన నలుగురికి చెందిన భూమిపై కూడా హక్కు





కల్పించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని బాధితులు ఆరోపించారు.ఈ విషయంపై జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, తహసీల్దార్‌లకు పలుమార్లు అర్జీలు సమర్పించినట్లు తెలిపారు.మా సమస్యపై స్పందించి, జిల్లా కలెక్టర్ భూ సమస్యను పరిష్కరించాలని కోరుకున్నామని,స్పందించిన కలెక్టర్ ఆర్డీఓ, తహసీల్దార్, మండల సర్వేయర్‌లను ఆదేశించినట్లు బాధితులు పేర్కొన్నారు. అయినప్పటికీ ధర్మవరం మండల రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు తమ సమస్యపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. గతంలో సర్వేయర్లు వచ్చి భూమిని పరిశీలించినప్పటికీ పూర్తి స్థాయిలో సర్వే నిర్వహించి హద్దులు చూపించకుండా వెళ్లిపోయారని వాపోయారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని పీజీఆర్ఎస్‌లోనూ ఫిర్యాదులు చేసినట్లు తెలిపారు. తాజాగా తహసీల్దార్ కార్యాలయం నుంచి బుధవారం తమ భూమిని సర్వే చేస్తామని నోటీసు అందినట్లు బాధితులు చెప్పారు. దీంతో ఉదయం 10 గంటల నుంచి సర్వేయర్‌కు ఫోన్ చేస్తున్నా స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలోనూ పలుమార్లు సర్వే చేస్తామని హామీ ఇచ్చినా అమలు కాలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా స్పందించి సర్వే నంబర్ 458-3లో తమ భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేయించి, హద్దులు నిర్ధారించి తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

## మండపేట ఎంపీఎస్‌లో ఘనంగా జన్మాష్టమి వేడుకలు

ముకుందా... మురారి అంటూ చిన్ని కృష్ణుల సందడి



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 03:** మండపేట పబ్లిక్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజ్‌లో జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ విద్యార్థులు తమ ప్రతిభను చాటుకుంటూ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. చిన్నారులు కృష్ణులు, గోపికల వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు. గోపికల వేషధారణలో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శన చూపరులను అలరించింది. పాఠశాల ఆవరణలో సంప్రదాయబద్ధంగా నిర్వహించిన ఉట్టికొట్టే కార్యక్రమంలో విద్యార్థులు కేరింతలు కొడుతూ ఉత్సాహంగా పాల్గొన్నారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు గాలిలో ఎగురుతూ ఉట్టి కొట్టి వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అన్ని మతాల సంస్కృతీ సంప్రదాయాలను పరిరక్షించడం ఎంతో ముఖ్యమని, భావితరాలకు పండుగలు, సంస్కృతి, సంప్రదాయాలను పరిచయం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఎంపీఎస్ డైరెక్టర్ వల్లూరి చిన్నారావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఎస్ కాలేజ్ ప్రిన్సిపల్ దేవళ్ళ సాయి గంగాధర్ రావు, స్కూల్ ఏవోలు పుట్టా హేమాంబిక, మానేపల్లి కిరణ్మయి, దేవళ్ళ ప్రసన్న, తిరుశుల దత్తాత్రేయ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఈశ్వరయ్య

-మొదటిపేజీ తరువాయి

సమర్థవంతంగా నిర్వర్తించిన ఈశ్వరయ్య ప్రస్తుతం సిపిఐ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. భారత కమ?యనిస్టు పార్టీ ఉన్నతి కోసం అహర్నిశలూ శ్రమిస్తున్న ఆయన నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం, హక్కుల పరిరక్షణ కోసం పోరాట పంథాలో పయనిస్తూ భవిష్యత్ ఉద్యమాలను నిర్మిస్తున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత, తిరోగమన, ఆర్థిక విధానాలను ఎండగట్టడంతోపాటు కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, విద్యార్థులు, యువతీ యువకులు, మహిళలు, పేదలు, అణగారిన వర్గాల ప్రజల గొంతుకగా పనిచేస్తున్నారు. రాష్ట్రంలో సిపిఐ పార్టీని బలోపేతం చేయడంలో, ప్రజా ఉద్యమాలను విస్తరించడంలో ఈశ్వరయ్య కీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, భారత రాజ్యాంగ పరిరక్షణ కోసం ఆయన నిరంతరం తన గొంతును వినిపిస్తున్నారు. ప్రస్తుతం దేశంలో, రాష్ట్రంలో కార్పొరేట్ అనుకూల విధానాలు అమలు జరుగుతున్న నేపథ్యంలో, సిపిఐ జాతీయ కార్యవర్గంలోకి ఈశ్వరయ్య ఎన్నిక కావడం రాష్ట్రంలో ప్రజా ఉద్యమాలకు మరింత బలాన్ని చేకూరుస్తుంది. రాష్ట్ర ప్రజల సమస్యలను జాతీయ స్థాయిలో మరింత సమర్థవంతంగా ప్రస్తావించేందుకు ఈ అవకాశం ఉపయోగపడుతుంది

## తెలంగాణ మంత్రి కొండా సురేఖ బర్తరఫ్

-మొదటిపేజీ తరువాయి

జారీ చేసింది. ఆమె తన వివరణ పంపారు. కుమార్తె వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని.. వాటితో తనకు సంబంధం లేదని పేర్కొన్నారు. ఆమె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేయొద్దని కోరారు. మరోవైపు వనపర్తి వ్యవహారంలో ఎమ్మెల్యే మేఘారెడ్డిపై మాజీ మంత్రి చిన్నారెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా చర్చనీయాంశం అయ్యాయి. వివరణ ఇవ్వాలని ఆయనకూ డీసీసీ షోకాజ్ నోటీసు జారీ చేసింది. సురేఖ, చిన్నారెడ్డి ఇచ్చిన వివరణలను హైకమాండ్‌కు పీసీసీ పంపిన విషయం తెలిసిందే.

## వన్య ప్రాణుల మరణాలపై సమగ్ర అధ్యయనం

-మొదటిపేజీ తరువాయి

ఉన్న ప్రాంతాలను సందర్శించి, వాటి మరణాలకు దారితీస్తున్న అంశాలు, ఆవాసాల్లో పరిస్థితులు, సంచార మార్గాల్లో అమలు చేస్తున్న భద్రతా ఏర్పాట్లు, వేట నిరోధక చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థలు, అటవీ అగ్నిప్రమాదాల నియంత్రణ, నీటి వనరుల లభ్యత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంది. దీంతో పాటు పులులు, చిరుతలు, ఏనుగులు, ఇతర వన్యప్రాణుల సంరక్షణకు అమలవుతున్న కార్యక్రమాలను సమీక్షించి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, నివారణ చర్యలపై సూచనలు చేయనుంది. వన్యప్రాణుల ఆవాసాల అభివద్ధి, సహజ ఆహార వనరుల పెంపు, సంచార మార్గాల సంరక్షణ, స్థానిక ప్రజల భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రత్యేక నివేదిక రూపొందించి పవన్ కళ్యాణ్‌కి అందజేస్తుంది.

## సెప్టెంబర్ 4 న మాంసం ఌ బీఫ్ దుకాణాల మూసివేత

## జీహెచ్‌ఎంసీ ఆదేశాలు

**హైదరాబాద్,** శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని 04 సెప్టెంబర్ 2026న గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్‌ఎంసీ) పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలతో పాటు రిటైల్ మాంసం ఌ బీఫ్ దుకాణాలను మూసివేయాలని జీహెచ్‌ఎంసీ ఆదేశాలు జారీ చేసింది.జీహెచ్‌ఎంసీ చట్టం, 1955లోని సెక్షన్ 533(బి) కింద జారీ చేసిన నోటీసు ప్రకారం, శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదిన ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నారు.జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జీహెచ్‌ఎంసీ పరిధిలోని అన్ని గొర్రెలు, మేకలు మరియు పశువుల కబేళాలు, మాంసం ఌ బీఫ్ దుకాణాల మూసివేతను సమర్థవంతంగా అమలు చేయడంలో మున్సిపల్ అధికారులకు పూర్తి సహకారం అందించాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్లను కోరారు.

## చంచల్గూడ - సంతోష్ నగర్ స్టీల్ ఫ్లైఓవర్ ను ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**హైదరాబాద్** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం నాడు చంచల్ గూడ ? సంతోష్ నగర్ స్టీల్ ఫ్లై ఓవర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు పొన్నం ప్రభాకర్, అజారుద్దీన్, ఎంపీలు అసదుద్దీన్ ఓవైసీ, వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. రూ.620 కోట్లతో 3.2 కిలోమీటర్ల పొడవు,16.6 మీటర్ల వెడల్పుతో నాలుగు లేన్లుగా ఫ్లై ఓవర్ నిర్మాణం జరిగింది. ముఖ్యమంత్రి ఓపెన్ టాప్ వాహనంలో ప్రయాణించి ఫ్లైఓవర్ ను పరిశీలించారు.

## తెలుగు రాష్ట్రాలకు వర్ష సూచన..

## 13 జిల్లాలకు ఎల్లో అలర్ట్

హైదరాబాద్/అమరావతి:తెలుగు రాష్ట్రాల్లో రాగల కొద్దిరోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈశాన్య మధ్యప్రదేశ్ పరిసరాల్లో కొనసాగుతున్న అల్పపీడనం, దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనంతో పాటు బంగాళాఖాతం వరకు విస్తరించిన రుతుపవన ద్రోణి ప్రభావంతో వర్షాలు కురుస్తాయని అధికారులు తెలిపారు

# ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకున్న సాకే ధీరజ్

**అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గుర్తింపు**
**జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ధీరజ్**
**2 సంవత్సరాల 8 నెలల వయసులో 1,152 మీటర్ల రోడ్ స్కేటింగ్ ఫీట్**

**అంకుశం న్యూస్?అనంతపురం, 02 సెప్టెంబర్ :** అనంతపురం నగరానికి చెందిన రెండున్నర ఏళ్ల చిన్నారి ధీరజ్ సాకే అంతర్జాతీయ స్థాయిలో అరుదైన ఘనత సాధించి జిల్లా ఖ్యాతిని చాటాడు. ప్రఖ్యాత అంతర్జాతీయ రికార్డు సంస్థ "ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్" (×త్వతీఖ్‌అశీఖ్రీ దీశీఠి శీట =వఔశీతీం) నిర్వహించిన ప్రతిభా విభాగంలో ధీరజ్ సాధించిన అద్భుతమైన స్కేటింగ్ ఫీట్‌కు గుర్తింపుగా "సూపర్ టాలెంటెడ్ కిడ్" (ాఖ్జు= ాూాజుచీజుణ ఖ×ణ) మరియు "వన్ ఇన్ ఏ మిలియన్" (ాచీజు ×చీ ా వీ×ూా×ూచీ) బిరుదులతో కూడిన అధికారిక రికార్డు పురస్కారం లభించింది. ఈ సందర్భంగా ఈరోజు అనంతపురం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ఆనంద్ ని ధీరజ్ తన



తల్లిదండ్రులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. చిన్నారి ప్రతిభను స్వయంగా అభినందించిన గౌరవ కలెక్టర్, ధీరజ్‌కు మెడల్ తొడిగి, అధికారిక సర్టిఫికేట్‌ను అందజేసి ఘనంగా సత్కరించారు. ఇంత చిన్న వయసులోనే కఠినమైన రోడ్ స్కేటింగ్‌లో రికార్డు సాధించడం గర్వకారణమని కలెక్టర్ ప్రశంసించారు.

**రికార్డు వివరాలు:**
కేవలం 2 సంవత్సరాల 8 నెలల వయసు కలిగిన మాస్టర్ సాకే ధీరజ్, క్వాడ్ స్కేట్స్ (ఒఖ్ఖుఐ ాఎఖ్ఫ్వం) సహాయంతో రోడ్డుపై నిరంతరాయంగా 1,152 మీటర్ల దూరాన్ని కేవలం 11 నిమిషాల 50 సెకన్లలో పూర్తి చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు. చిన్నారి చూపిన అసాధారణమైన శారీరక దృఢత్వం, ఏకాగ్రత మరియు వేగాన్ని గుర్తించిన ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ రికార్డ్స్ కమిటీ ధీరజ్ పేరును అధికారిక రికార్డుల జాబితాలో నమోదు చేసి ఈ అవార్డును ప్రదానం చేసింది.?భవిష్యత్తులో ధీరజ్ మరింతగా రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ అవార్డు రావడానికి ప్రోత్సహించిన ఆశ్రా రోలర్ స్కేటింగ్ అకాడమీ కోచ్ అంజి మరియు కుటుంబ సభ్యులను కలెక్టర్ అభినందించారు.

## చేనేత రంగం నుండి
## 15 వార్డుకు కోటం బాబు ఎంపిక !



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 3** ధర్మవరం లో బీజేపీ పార్టీ ప్రగతి కోసం కృషి చేస్తామని 15 వ వార్డు ఇంచార్జి గా నియమించబడిన, చేనేత రంగానికి చెందిన కోటం బాబు పేర్కొన్నారు. తనకు ఈ పదవి కేటాయించినందుకు రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్, మరియూ బీజేపీ కార్యాలయం ఇంచార్జి కగ్గోలు హరీష్ బాబు, బీజేపీజిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్, రాష్ట్ర చేనేత నేత గిర్రాజు నాగేష్ మరియూ బీజేపీ నాయకులు కార్యకర్తలు అందరికీ కృతజ్ఞతలు తెలియజేసారు

# ఎస్ఐఆర్ లో విచారణలు వేగవంతంగా పూర్తి చేస్తాం..
## వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 03 :** అమరావతి, వెలగపూడిలోని ఏపీ సెక్రటేరియట్ లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి గురువారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) – 2026పై జిల్లా కలెక్టర్లు ఢ జిల్లా ఎన్నికల అధికారులతో చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈఓ) వివేక్ యాదవ్ సమీక్ష నిర్వహించారు. అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, సీనియర్ అసిస్టెంట్ శామ్యూల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)లో భాగంగా.. విచారణలకి సంబంధించి జిల్లా వ్యాప్తంగా 1,22,601 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, రాబోయే 10 రోజుల్లో విచారణలను పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ప్రతి రోజు 12 వేల వరకు విచారణలు చేపడుతున్నామని తెలిపారు. పార్మ్ ఫర్ ఫైనల్ పబ్లికేషన్ కు సంబంధించి ఇప్పటివరకు దాదాపు 11 లక్షల దరఖాస్తులను పార్కింగ్ చేయగా, మిగిలిన 3 నుండి 4 లక్షల దరఖాస్తులను త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.? ఫారమ్–6కు సంబంధించి 11,327 దరఖాస్తులు, ?ఫారమ్–7కు సంబంధించి 242 దరఖాస్తులు,? ఫారమ్–8కు సంబంధించి 9,044 దరఖాస్తులను ప్రతిరోజు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ వేగంగా పూర్తి చేస్తున్నామని తెలిపారు. 48 గంటల కంటే ఎక్కువ



సమయం పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు ఏవీ లేకుండా 'జీరో పెండెన్సీ' లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. చీ+ఖ్రాలో పెండింగ్‌లో ఉన్న 15 ఫిర్యాదులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. అనంతపురం అర్బన్ మరియు తాడిపత్రి నియోజకవర్గాల్లో పెండెన్సీ ఎక్కువగా ఉన్నందున, ఆ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి రాబోయే 10 రోజుల్లో అన్ని ప్రక్రియలను పూర్తి చేయాల్సిందిగా ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు..

## అనంతపురం ఆర్డిటి కార్యాలయంలో (ఆర్డిటి) వ్యవస్థాపకులు కీ శే ఫాదర్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్ మాంచో ఫెర్రర్ ని కలసిన ఎమ్మెల్యే సునీత...

**అంకుశం న్యూస్, అనంతపురం, సెప్టెంబర్ 3** రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి) వ్యవస్థాపకులు కీ శే ఫాదర్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్ నీ మాంచో ఫెర్రర్ ని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పరిటాల సునీత కలిశారు. కుమారుడు, ఆర్డిటి సంస్థ ప్రోగ్రామ్ డైరెక్టర్. మాంచో ఫెర్రర్ ని అనంతపురంలోని కార్యాల యం నందు గౌరవపూర్వకంగా కలసి, రాప్తాడు నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డిటి సంస్థ నిర్వహిస్తున్న విద్య, వైద్యం, వెనుకబడిన వర్గాల కోసం చేస్తున్న అభివృద్ధి సంక్షేమం గురించి మంచో ఫెర్రర్ తో చర్చించిన రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీతమ్మ .





## ప్రజల గొంతుకగా సి ఎస్ ఆర్ 2.0 నిలవాలి
## ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:3 :** సీనియర్ జర్నలిస్ట్‌గా జర్నలిజం రంగంలో విశేష సేవలందించిన శ్రీనివాస్ రెడ్డి నూతనంగా స్థాపించిన సి ఎస్ ఆర్ 2.0 యూట్యూబ్ మీడియా ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.కదిరిలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ హాజరై రిబ్బన్ కట్ చేసి సి ఎస్ ఆర్ 2.0 యూట్యూబ్ మీడియా ఛానల్‌ను లాంఛనంగా ప్రారంభించారు.అనంతరం ఛానల్ లోగోను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు వాస్తవ సమాచారాన్ని చేరవేయడంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని అన్నారు.జర్నలిజం రంగంలో తనకున్న అనుభవంతో శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించిన సి ఎస్ ఆర్ 2.0 మీడియా ఛానల్ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి,ప్రజల గొంతుకగా నిలవాలని ఆకాంక్షించారు.ప్రస్తుత డిజిటల్ యుగంలో యూట్యూబ్ వంటి సామాజిక మాధ్యమాలు ప్రజలకు సమాచారాన్ని వేగంగా చేరవేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు.నిష్పక్షపాతంగా,వాస్తవాలను ప్రజలకు అందిస్తూ సి ఎస్ ఆర్ 2.0 మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.అనంతరం సి ఎస్ ఆర్ 2.0 యాజమాన్యానికి,సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ రెడ్డికి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.ఛానల్ విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.



## యశోద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 3** ధర్మవరం యశోద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శ్రీకృష్ణాష్టమి వేడుకలను విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా జరుపుకొన్నారని పాఠశాల డైరెక్టర్ శ్రీ యం. పృధ్విరాజ్ గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. శ్రీకృష్ణుని పూజానంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, భక్తి గీతాలు చూపరులను అలరింపజేశాయి. ముఖ్యంగా ప్రీ ప్రైమరీ విద్యార్థులు రాధాకృష్ణ, గోపికల వేషధారణలు మరియు ఉట్టి కొట్టడం వంటి కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ శ్రీ యం. పృధ్విరాజ్ గారు, ప్రిన్సిపల్, మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సంక్షేమ గురుకుల పాఠశాలలో ఎమ్మెల్యే నల్లమిల్లి ఆకస్మిక తనిఖీ



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 03:** అనపర్తి మండలం లక్ష్మీనరసాపురం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.గురువారం ఎమ్మెల్యే నల్లమిల్లి ఆకస్మిక తనిఖీలో విద్యార్థులకు నాణ్యత లేని ఆహారం అందించడం గుర్తించి ఆగ్రహం వ్యక్తంచేశారు.పాడైన కూరగాయలు,ఉల్లిపాయలు,ఉడకని భోజనం, తినడానికి పనికిరాని అరటి పండ్లు చూసి ఎమ్మెల్యే నల్లమిల్లి పరిశీలనలో కనపడటం తో ప్రిన్సిపల్, కేర్ టేకర్ పై తీవ్ర స్థాయిలో అసహనం వ్యక్తంచేశారు.అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కేర్ టేకర్, ప్రిన్సిపల్ కలిపి ఇక్కడ వ్యవహారం నడుపుతున్నారని కేర్ టేకర్ పరిస్థితి చూస్తే చాలా దారుణంగా ఉందని అన్నారు.పిల్లలు వాస్తవాలు చెప్పడానికి భయపడుతున్నారని విద్యార్థులకు పెట్టిన ఆహారం తినలేక డస్ట్ బిన్ లో పడేయడం జరుగుతుందని నల్లమిల్లి చెప్పారు.సాయింత్రం పెట్టవలసిన భోజనం ఉదయం 10 గంటలకే తయారు చేయడం, మెనూ ఫాలో కాకపోవడం పట్ల ఎమ్మెల్యే నల్లమిల్లి తీవ్రంగా మండిపడ్డారు.ఈ విషయాలన్నీ పై అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని తెలిపారు.విద్యార్థులు అడిగిన విధంగా ఫ్యాన్లు, లైట్లు ఏర్పాటు చేయడమే కాక భోజన వ్యవస్థలోను మార్పులు తీసుకొచ్చి నాణ్యమైన ఆహారం అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.తనిఖీలో ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ బాధితుల జీవితాల్లో కొత్త ఆశలు

**ఎ.కొండూరుకు జేజేఎం––అమరజీవి జలధారలు**
**గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన ప్రాజెక్టుకు ప్రాణం పోసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్**





**(అంకుశం, అమరావతి, సెప్టెంబర్ 3):** మూత్రపిండాల వ్యాధి (క్రానిక్ కిడ్నీ డిసీజ్) బారినపడిన ప్రజలతో మరో ఉద్దానాన్ని తలపించే ప్రాంతం ఎన్టీఆర్ జిల్లా, ఎ.కొండూరు మండలం. ఈ మండల పరిధిలో మొత్తం 21 గ్రామ పంచాయతీలు, 38 ఆవాసాలు ఉండగా, దాదాపు అన్ని గ్రామాలు దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి ప్రభావిత ప్రాంతాలుగా ఉన్నాయి. అందులో గిరిజనులు మాత్రమే నివసించే 15 తండాలున్నాయి. తాగేందుకు గుక్కెడు నీరు దొరక్క, ప్రమాదమని తెలిసినా కలుషిత జలాలతో గొంతు తడుపుకునే పరిస్థితి నెలకొంది. 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ సమస్య పవన్ కళ్యాణ్ గారి దష్టికి వచ్చింది. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ఎ.కొండూరుకు రక్షిత తాగునీటి సౌకర్యం కల్పించడం ద్వారా ఆ ప్రాంత ప్రజలను కిడ్నీ వ్యాధి బారి నుంచి కాపాడాలని సంకల్పించారు. అధికారం చేపట్టిన 26 నెలల్లోనే తన పరిధిలోని గ్రామీణ తాగునీటి సరఫరా శాఖ ద్వారా జల్ జీవన్ మిషన్––అమరజీవి జలధారల నిధులతో ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టును పూర్తి చేశారు. రూ. 49.94 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు 100 శాతం పనులు పూర్తి చేసుకుని ఆ ప్రాంత ప్రజల నీటి కష్టాలను తీర్చింది. –– గత ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ కూడా మొదలుపెట్టలేదు ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టును కూడా గత ప్రభుత్వం ఆర్భాటం చేసి, కనీసం టెండర్ ప్రక్రియను కూడా మొదలుపెట్టలేదు. ఒక్క పనీ ప్రారంభించలేదు. జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన ప్రాజెక్టు కావడం, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో 2024 మార్చి నాటికి గడువు కూడా ముగియడంతో ఈ ప్రాజెక్టుపై నీలినీడలు కమ్ముకున్నాయి. అయితే గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ పనులను ముందుకు తీసుకెళ్లారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను మరో నాలుగేళ్లు పొడిగించగా, రాష్ట్ర ప్రభుత్వం వాటా కూడా తక్షణమే విడుదల చేసి, పనులను యుద్ధప్రాతిపదికన ముందుకు తీసుకువెళ్లింది. కిడ్నీ వ్యాధితో ప్రజలు పడుతున్న అవస్థలను చూసి చలించిన ఉప ముఖ్యమంత్రి, నిర్దేశిత గడువులోపు పనులు పూర్తి చేయించారు. ఇబ్రహింపట్నం ఎన్టీపీసీ కాలువ నుంచి కష్ణా జలాలను స్వీకరించి, అక్కడే శుద్ధి చేసి, 130 కిలోమీటర్ల పైప్‌లైన్, 12 ఓవర్‌హెడ్ ట్యాంకుల సహకారంతో దాదాపు 75,000 మందికి ఒక్కొక్కరికి రోజుకు 55 లీటర్ల చొప్పున స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు. ఎ.కొండూరు తాగునీటి ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు, గ్రామీణ నీటి సరఫరా శాఖ ఆధ్వర్యంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివద్ధి, రెవెన్యూ, అటవీ, పర్యావరణ, రైల్వే శాఖలతో పాటు నేషనల్ హైవేస్ అథారిటీ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, పైప్‌లైన్ నిర్మాణానికి అత్యంత త్వరితగతిన అనుమతులు లభించేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లారు.

## ధర్మవరం ఆర్డిటి స్టేడియంలో ఉమ్మడి జిల్లాల మహిళా క్రికెట్ సెలక్షన్స్ జరుగును ఆసక్తి గల మహిళా క్రికెటర్లు పాల్గొనండి...

**అంకుశం న్యూస్, సత్యసాయి,సెప్టెంబర్ : 3** శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని ఆర్డిటి మైదానం నందు దుర్గం మహిళా క్రికెట్ సెలక్షన్స్ సెప్టెంబర్ 4 తారీఖున ఉదయం 9 గంటలకు ప్రారంభమవుతుంది అండర్ 15 అండర్ 18 రెండు గ్రూపులుగా సెలక్షన్లు జరుగును. రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆర్డిటి ఆధ్వర్యంలో సత్య సాయి జిల్లా అనంతపురం జిల్లాలోని ప్రతిభ ఉన్న గ్రామీణ మహిళా క్రికెటర్లను గుర్తించే కార్యక్రమం తీసుకోవడం జరిగింది ఆర్డిటి రూరల్ క్రికెట్ టాలెంట్ పేరుతో జిల్లా వ్యాప్తంగా మహిళా క్రికెట్ సెలక్షన్లు నిర్వహించడం జరుగుతున్నది ధర్మవరం, పుట్టపర్తి చుట్టుపక్కల ప్రాంతాల్లో మహిళా క్రికెట్ పట్ల ఆసక్తి ఉన్నటువంటి వాళ్లు స్కూళ్లు కాలేజీలు ఇతర సంస్థల్లో పని చేస్తున్న మహిళా క్రికెటర్లందరూ ఈ ఎంపికలో పాల్గొనవచ్చు ను.ఆసక్తి గల వారు నేరుగా మైదానంకు వచ్చి పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.ఆర్డిడి రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ స్పోర్ట్స్ డిపార్ట్మెంట్.



# జల్ జీవన్ మిషన్ పనులను రెండు నెలల్లో వేగవంతంగా పూర్తి చేయాలి..





**: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..**

**: జల్ జీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి త్రాగునీరు అందించాలి.**

**: రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత..**

**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 03 :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో గురువారం రాప్తాడు నియోజకవర్గంలో త్రాగునీటి సరఫరా కోసం చేపట్టిన జల్ జీవన్ మిషన్ పనులపై ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్ఈ, అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్లతో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు, అనంతపురం రూరల్, రాప్తాడు మండలాల్లో చేపట్టిన పనుల పురోగతి, ఎంతవరకు పనులు పూర్తయ్యాయి, ఎక్కడెక్కడ పనులు చేపట్టాలి, తదితర అంశాలపై ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ సమీక్ష చేశారు. ఈ సందర్భంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి వీలైనంత త్వరగా గ్రామాలకు త్రాగునీరు అందించాలన్నారు. జల జీవన్ పథకం కింద అనంతపురము రూరల్ మండలంలో సాయి పావని కంపెనీ 40 కోట్ల రూపాయలతో పనులు ప్రారంభించగా, ఇప్పటివరకు రూ.18 కోట్ల పనులు చేశారని, అందులో ఇప్పటివరకు 15 కోట్ల 50 లక్షల రూపాయల బిల్స్ ఇచ్చారని, 2 కోట్ల 50 లక్షలు బిల్స్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఇందులో ఇంకా 22 కోట్ల రూపాయల పనులు చేయాలన్నారు. ఆత్మకూరు మండలంలో సరస్వతి కంపెనీ 50 కోట్ల 43 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించగా, రూ.38 కోట్ల పనులు చేశారని, వారికి 34 కోట్ల బిల్స్ ఇచ్చారని, ఇంకా 12 కోట్ల 43 లక్షల రూపాయల పనులు చేయాలన్నారు. వారు ఆత్మకూరులో 10 గ్రామాలు, అనంతపురము రూరల్ పరిధిలో 4 గ్రామాలు, రాప్తాడులో 6 గ్రామాలలో పనులు చేస్తున్నారని, 50 శాతం పనులు చేసి మిగిలిన పనులు కాంట్రాక్టర్ పూర్తి చేయలేదన్నారు. సాయి పావని కాంట్రాక్టర్ వారు 31 గ్రామాలలో (కక్కలపల్లి కాలనీ, పాపంపేట, సజ్జల కాలువ, చిన్నంపల్లి, ఆలమూరు, కాటిగానికాలువ, రాచానపల్లి, జా.ఖ.యూనివర్సిటీ చుట్టూ గ్రామాలు వీటితో పాటు 19 గ్రామాలు) పనులు చేస్తున్నారని, ఇందులో 50 శాతం పనులు చేశారని, మిగిలిన పనులు పూర్తి చేయాల్సి ఉందన్నారు. త్రాగునీటి సమస్యలు లేకుండా చిన్న చిన్న రిపేర్ ఏమైనా ఉంటే వెంటనే పరిష్కరించి గ్రామాలకు నీటి సరఫరా చేయాలని సూచించారు. పీఏబీఆర్ డ్యాం దగ్గర మెయిన్ పైప్ లైన్ 600 మీటర్లు పెండింగ్ లో ఉందన్నారు. పీఏబీఆర్ డ్యాం దగ్గర ఫిల్టర్ బెడ్స్ పనులు ఇప్పటివరకు మొదలు కాలేదని, పూర్తిచేయాలన్నారు

– ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ కింద త్రాగునీటి సరఫరా పనులను రెండు నెలల్లో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రస్తుతం నెలకొన్న ఎల్.నినో విపత్కర పరిస్థితుల్లో జల్ జీవన్ మిషన్ పనులను రెండు నెలలలోగా వేగవంతంగా పూర్తి చేసి 30 గ్రామాలకు త్రాగునీరు అందించాలని ఆదేశించారు. మౌలిక వసతుల పనులను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్రధానంగా పంపింగ్ హౌస్ వద్ద 60 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పంపింగ్ హౌస్ వద్ద కొత్త సాండ్ ఫిల్టర్లను అమర్చేందుకు చర్యలు చేపట్టాలని, దీనికి సంబంధించిన ఆర్డర్లను వెంటనే పూర్తి చేసి, రాబోయే 2 నెలల్లో పనులను చేపట్టాలనే లక్ష్యంగా పెట్టుకుని పూర్తి చేయాలన్నారు. సబ్‌కాంట్రాక్టర్ ద్వారా కిర్లోస్కర్ కంపెనీ పంప్ సెట్ల కోసం ఆర్డర్ ప్రక్రియ వేగవంతం చేయాలని, రాబోయే 3-4 రోజుల్లో పేమెంట్లు పూర్తి చేసి, అధికారికంగా ఆర్డర్ ఖరారు చేయాలన్నారు. సాండ్ ఫిల్టర్లు, పైప్‌లైన్ల డయామీటర్ పెంపు మరియు ఇతర సాంకేతిక మార్పులకు సంబంధించిన రివైజ్డ్ వర్కింగ్ ఎస్టిమేట్లకు వారంలోగా ఎస్ఈ / సీఈ స్థాయి అధికారుల నుండి ఆమోదం లభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉండగా వెంటనే ఇవ్వాలని రెవెన్యూ అధికారులని ఆదేశించారు.

## ఘనంగా ఎంపీ బీకే పార్థసారథి పుట్టినరోజు వేడుకలు




**అంకుశం న్యూస్,పెనుగొండ,సెప్టెంబర్:3 :** పెనుకొండ నియోజకవర్గం,గోరంట్ల పట్టణంలోని గవర్నమెంట్ హాస్పిటల్ నందు హిందూపురం పార్లమెంటు సభ్యులుబి.కె పార్థసారథి పుట్టినరోజు సందర్భంగా బి కె అభిమానుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన నాయకులు బి.కె అభిమానులు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## హరీష్ స్కూల్లో కృష్ణాష్టమి సంబరాలు




**అంకుశం న్యూస్,కదిరి,సెప్టెంబర్:3:** కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో గురువారం ప్రిన్సిపాల్ ఎం.ఎస్.కిరణ్ అధ్యక్షతన కృష్ణాష్టమి పండుగను పురస్కరించుకొని ఘనంగా సంబరాలు నిర్వహించారు.చిన్నారులు వేసిన కృష్ణుడు,గోపికల వేషధారణ ఆకట్టుకుంది.భక్తి పాటలకు చిన్నారులు చేసిన నృత్యాలు అలరించడంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ కృష్ణాష్టమి పండుగను గోకులాష్టమి,అష్టమి రోహిణి అని కూడా పిలుస్తారని తెలిపారు.శ్రావణ లేదా భాద్రపద మాసంలో కృష్ణ పక్ష అష్టమి తిథి రోజున కృష్ణుడు ఉత్తరప్రదేశ్‌లోని మథుర నగరంలో జన్మించినట్లు పురాణాలు చెబుతున్నాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమలలోరిసెప్షన్ విభాగంపై అదనపు ఈవో సమీక్ష



**అంకుశం న్యూస్ తిరుమల సెప్టెంబర్ 3** ఈ నెల 15 నుండి 23వ తేది వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వసతి గదుల కేటాయింపునకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య ఆదేశించారు. గురువారం తిరుమలలోని సుధర్మ సమావేశ మందిరంలో రిసెప్షన్ విభాగంపై అదనపు ఈవో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గదులకుమరమ్మతులు ఏవైనా ఉంటే త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. బ్రహ్మోత్సవ విధులకు డిప్యూటేషన్ పై వచ్చే సిబ్బందికి వసతి కేటాయించేందుకు వీలుగా తిరుమలలోని మఠాలు, కర్ణాటక సత్రాల్లోని 60 శాతం గదులను బ్రహ్మోత్సవ రోజుల్లో టీటీడీ రిసెప్షన్ విభాగం నియంత్రణలోకి తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుమల ఎస్టేట్ అధికారి వేంకటేశ్వర్లు, ఇన్ ఛార్జ్ ఐటీ జీఎం వేంకటేశ్వర్లు నాయుడు, రిసెప్షన్ ఓఎస్డీ శ్రీ సత్రే నాయక్, ఏఈఓ అశోక్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ప్రగతి కోసం కృషి..



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 3** ధర్మవరం లో బీజేపీ పార్టీ ప్రగతి కోసం కృషి చేస్తామని 13 వ వార్డు ఇంచార్జి గా నియమించబడిన, బీజేపీ జిల్లా కార్య వర్గ సభ్యురాలు శ్రీ మతి పాలగిరి వరలక్ష్మి పేర్కొన్నారు. తనకు ఈ పదవి కేటాయించిన సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ఆరోగ్య వైద్య శాఖ మంత్రి వై. సత్య కుమార్ యాదవ్, మరియూ బీజేపీ కార్యాలయం ఇంచార్జి కగ్గోలు హరీష్ బాబు, బీజేపీ జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్ గార్లకు మరియూ బీజేపీ మహిళలకు ఆమె కృతజ్ఞతలు తెలియజేసారు పార్టీ ప్రగతి కోసం అందరూ కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు

## రైతు బిడ్డ డాక్టర్ కల సాకారం నీట్‌లో సత్తా చాటి నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించిన మనుకృష్ణ



**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 3** సాధారణ వ్యవసాయ కుటుంబానికి చెందిన విద్యార్థి పంపు మనుకృష్ణ పట్టుదలనే ఆయుధంగా చేసుకుని, ప్రతిభ చాటి ప్రతిష్టాత్మక నీట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించి, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ (బ్యాచిలర్ ఆఫ్ మెడిసిన్ అండ్ బ్యాచిలర్ ఆఫ్ సర్జరీ) సీటు కైవసం చేసుకున్నాడు. రాప్తాడు మండల కేంద్రం వ్యవసాయ కుటుంబానికి చెందిన పంపు ఇంద్రశేఖర్, జ్యోతి దంపతుల కుమారుడైన పంపు మనుకృష్ణ, చిన్నప్పటి నుంచి ఏకాగ్రతతో చదువుతూ ప్రతి పరీక్షలోనూ విశేషమైన ఉత్తమ ప్రతిభ కనపరిచేవాడు. మనుకృష్ణ 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు రాప్తాడు మండలం చిన్మయనగర్ లోని ఎల్.ఆర్.జి పాఠశాలలో చదివి ప్రాథమిక విద్యను పూర్తి చేసుకున్నాడు. అనంతరం విజయవాడలోని గోశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి 958 మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించాడు. ఆపై నీట్ పరీక్షలో 490 మార్కులు సాధించి, బీసీ–బీ కేటగిరీలో 3,196 ర్యాంకును కైవసం చేసుకుని, నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు పొందాడు. సాధారణ రైతు కుటుంబం నుంచి వచ్చి, చిన్నతనం నుంచే చదువుపై ప్రత్యేక శ్రద్ధతో శ్రమించి డాక్టర్ సీటు సాధించడం పట్ల స్థానికులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ మనుకృష్ణకు, అతని తల్లిదండ్రులు ఇంద్రశేఖర్, జ్యోతిలకు అభినందనలు తెలియజేశారు.

## ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల గణన నివేదికలపై అభ్యంతరాల స్వీకరణ



–ఎంపీడీఓ బి.విజయలక్ష్మి

**రాప్తాడు అంకుశం న్యూస్ సెప్టెంబర్ 3** మండల వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల గణనకు సంబంధించి రూపొందించిన ఓటర్ల/ప్రజా వివరాల ప్రచురణ అనంతరం, వాటిపై ప్రజల అభ్యంతరాలను స్వీకరించేందుకు గురువారం 16 పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించారు. రాప్తాడు మండల కేంద్రంలో ఎంపీడీవో బి. విజయలక్ష్మి ప్రత్యేకంగా పాల్గొనగా హంపాపురం, పుల్లలరేవు గ్రామాల్లో పరిధిలో డిప్యూటీ ఎంపీడీవోలు అచ్యుతానంద బాబు, అశోక్ బాబు, ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు నిర్వహించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ ఇటీవల మండల పరిధిలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ కుల గణన ప్రచురణ పూర్తయిందన్నారు. తెలిపారు. ప్రచురించిన జాబితాలపై ప్రజలకు ఏవైనా అభ్యంతరాలు, సవరణలు లేదా మార్పులు చేర్పులు ఉంటే గ్రామసభల ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావచ్చని సూచించారు. స్వీకరించిన అభ్యంతరాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఒకవేళ ఎలాంటి అభ్యంతరాలు రాకపోతే, ప్రస్తుతం ప్రచురించిన జాబితాలనే తుది (ఫైనల్) నివేదికగా పరిగణించి ఉన్నతాధికారులకు నివేదిస్తామని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ తలారి శివ, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి పోషణ ప్రతి మహిళకు అవకాశం

జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్





**అంకుశం న్యూస్ పుట్టపర్తి, సెప్టెంబర్, 03:** శ్రీ సత్యసాయి జిల్లాలో కుటుంబాల పోషకాహార స్థాయిని మెరుగుపరచడం, స్థానిక ఆహార వైవిధ్యాన్ని ప్రోత్సహించడం మరియు మహిళలకు పోషణ ఆధారిత జీవనోపాధి అవకాశాలను కల్పించడమే లక్ష్యంగా చేపట్టిన "పోషణ వనిత" కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ గురువారం ఘనంగా ప్రారంభించారు. గణేష్ సర్కిల్ లోని సాయి ఆరామం నందు నిర్వహించిన ఈ ప్రారంభోత్సవంలో డిఆర్‌డిఎ పిడి నర్సయ్య, వాసన్ (ఔూూూాచీ) అసోసియేట్ డైరెక్టర్ భాగ్యలక్ష్మి, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమ ప్రాముఖ్యత, లక్ష్యాలు మరియు అమలు విధానంపై కలెక్టర్ వివరాలను వెల్లడించారు.

**పోషకాహార అవగాహన – ఆచరణ:**

పోషణ వనిత కార్యక్రమం కేవలం సమాచార ప్రచారానికే పరిమితం కాకుండా, ప్రజల రోజువారీ ఆహారపు అలవాట్లలో ప్రత్యక్ష మార్పు తేవడానికి కృషి చేస్తుంది. ప్రతి కుటుంబానికి వారి అవసరాలకు తగిన పోషకాహార సూచనలను ఆచరణాత్మకంగా అందిస్తారు

**మహిళలకు ఆదాయం – స్వయం ఉపాధి:**

స్థానికంగా ఉండే మహిళలను 'పోషణ వనిత'లుగా ఎంపిక చేస్తారు. వీరు గ్రామీణ కుటుంబాలకు పోషణపై మార్గదర్శనం చేయడమే కాకుండా, పోషకాహార ఉత్పత్తుల తయారీ, ప్రాసెసింగ్, విలువ జోడింపు (ఋశ్రీబవ ాూఎఅఱశీఅ), మరియు విక్రయాల ద్వారా స్వయం ఉపాధి పొందుతారు. ఈ కార్యక్రమం లో డిఆర్‌డిఎ పిడి నరసయ్య,ఎల్డిఎమ్ ఫనింద్ర కుమార్,ఐసిడిఎస్ పిడి ప్రమీల,వ్యవసాయం డిఏఓ కృష్ణయ్య,డిప్యూటీ డిఎండహెచ్ఓ సునీల్ మరియూ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో డెంటల్ చైర్స్, సీసీ రోడ్డు, , కాంపౌండ్ వాల్ ప్రారంభం...

**విజయవాడఎంపీ కేశినేని శివనాథ్**

**ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ ప్రభుత్వ సలహాదారు షరీఫ్ తో కలిసి అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎంపీ చిన్ని**





**అంకుశం న్యూస్ విజయవాడ సెప్టెంబర్ 3** ప్రభుత్వ దంత వైద్య కళాశాల ఆవరణలో సుమారు రూ.60 లక్షల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, ప్రభుత్వ సలహాదారుడు షరీఫ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ చిన్ని మాట్లాడుతూ ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేకంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కళాశాల ఆవరణలో నూతన డెంటల్ చైర్స్, 24 బెడ్లు, సీసీ రోడ్లు, పార్కింగ్ షెడ్, కాంపౌండ్ వాల్ తదితర అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని చెప్పారు. ప్రతిరోజూ సుమారు 500 మంది వరకు ఔట్ పేషెంట్లు (ఓపీ) దంత వైద్య సేవల కోసం ప్రభుత్వ దంత వైద్య కళాశాలకు వస్తున్నారని ఎంపీ తెలిపారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు, వారికి అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా కల్పించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. మెడికల్ యూనివర్సిటీలో కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని కేశినేని శివనాథ్ చిన్ని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ డెంటల్ కాలేజ్ మరియు హాస్పిటల్ ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని శ్రీనివాసరావు, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రఘునందన్ రావు హెచ్ డి ఎస్ నెంబర్ గుమ్మడి కృష్ణారావు, వివిధ విభాగాల హెచ్వోడీలు పాల్గొన్నారు

## వేతనాలు కోసం సత్యసాయి కార్మికుల ధర్నా



**బుక్కరాయసముద్రం అంకుశం న్యూస్ సెప్టెంబర్ 3** భగవాన్ సత్యసాయి మంచినీటి సరఫరా పథకంలో పని చేస్తున్న కార్మికులకు గత ఐదు నెలల నుంచి ప్రభుత్వం వేతనాలు మంజూరు చేయలేదు. వాటికి నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటి నుంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని పంప్ హౌస్ కేంద్రాల్లో కార్మికులు ధర్నా చేస్తున్నారు. పీఏబీ ఆర్ డ్యాం తాడిమర్రి కళ్యాణదుర్గం పంప్ హౌస్ లో కార్మికులు వినూత్న రీతిలో ధర్నాలు చేశారు. పీఏబీఆర్ డ్యాం నందు కార్మికులు గడ్డి తింటూ నిరసన వ్యక్తం చేశారు. అందులో భాగంగా సెప్టెంబర్ ఒకటి నుంచి బుక్కరాయసముద్రం హెచ్ ఎల్ సి పంప్ హౌస్ నందు జేఏసీ కమిటీ సభ్యులు బంద్ చేస్తున్నారు. ప్రభుత్వం వేతనాలు మంజూరు చేసేంతవరకు ధర్నాను కొనసాగిస్తామని కార్మిక సంఘం నాయకులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జే ఏసీ కార్మిక సంఘం నాయకులు చింతకాయల నరేష్ కళ్యాణదుర్గం వన్నూరప్ప పీఏబీఆర్ డ్యాం శ్రీనివాసులు ఆత్మకూరు శ్రీరాములు గోవిందు జగదీశ్వర్ రెడ్డి ప్రకాష్ చిన్న రాజు కుమార్ నాయుడు గంగప్ప వీరయ్య రామకృష్ణ విజయ్ కుమార్ నాయక్ శ్రీనివాసులు ఓబులేసు సత్యనారాయణ శంకర్ తదితరులు పాల్గొన్నారు.